

# టెన్నిస్ టూర్నమెంట్

టెన్నిస్ ఆటలకని నాలుగుమూలలా తిరిగి అలిసిపోయి, మిగిలిన సెలవు వారంరోజులూ ఇంటిపట్టున విశ్రాంతిగా గడుపుదా మనుకుంటున్న సమయానికి, గిరి వుత్తరం వచ్చిపడింది. కరూరులో తన ఆధ్వర్యాన కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్‌టూర్నమెంటు నడుపుతున్నదనీ, నేను తప్పకుండా పాల్గొనాలనీ రాశాడు. రాకపోకల ఖర్చులూ, దినవెచ్చాలూ మొదలైన టూర్నమెంటు ఆటగాళ్ల మామూళ్లు బాగానే ముడతాయనికూడా ఒకముక్క ఇరికించాడు. ఇండియన్ రేంకింగ్‌కి లెక్కకిరాని కరూరు టూర్నమెంట్‌వంటి ఆటల్లో పాల్గొనేటప్పుడు మేం ముఖ్యంగా గమనించేది ఖర్చులూ ఇత్యాదికని రాబట్టుకునే సొమ్మే అయినా, ఈ సారి నన్నాకర్షించింది అదికాదు. ఈ టూర్నమెంటు గెలవడంవల్ల రేంకింగ్‌కి పాయింట్లు రావు. పోనీ గత మాసాల్లో నన్ను జయించిన ముగ్గురిలో

సి. రామచంద్రరావు

ప్రయత్నించే అవకాశముందనుకున్నా, ముగ్గురూకూడా వింబిల్డన్‌లో ఆడడానికి ఇంగ్లండు వెళ్ళిపోయారు. ఇంక కరూరులో ఆడేవారు, ఇంతకుముందు నేను జయించిన వారైనా వుండాలి, లేదా నన్ను గెలవగలిగిన శ్రేణికి చెందినవారు కాకనైనాపోవాలి. అంటే ఈ టూర్నమెంటు గెలవడంవల్ల నాకు ఒరిగేది ఏమీ లేకపోగా, ఏ కారణంచేతనయినా ఓడిపోతే టెన్నిస్‌లోకంలో చెప్పలేని నామర్దా కలుగుతుంది. కాని ఈ విషయాలన్నీ నన్నంతగా బాధించలేదు. ఇన్నేళ్ళ తరవాత గిరినీ, కమలనీ చూసే అవకాశం నేను ససేమిరా వదలదలచుకోలేదు. అసలు ఉత్తరం వచ్చింది మొదలు యెప్పుడువెళ్ళి వాళ్ళింట్లో వాలామా అని మనసు ఒకే ఆరాటపడడం మొదలు పెట్టింది. ఆనాడే బయలుదేరుతున్నట్టు గిరికి తంతి యిచ్చాను. కరూరు వెళ్ళడానికి ఒక పగలు మద్రాసులో ఎలాగూ ఆగవలసి వుంటుంది. కనుక, వీలుంటే మర్నాడు సాయంత్రం యెగ్జిబిషన్ టెన్నిస్ ఏర్పాటు చేయవలసిందని నా మిత్రుడు రామకృష్ణకికూడా ఒక తంతి పంపించాను.

మద్రాసులో అనుకోని సంఘటన జరిగింది. యెగ్జిబిషన్ ఆట ముగించి, స్నానంచేసి బట్టలు మార్చుకోడానికని క్లోక్ రూమ్‌కి వెళుతున్న సమయంలో గారు, కమలతండ్రి అక్కడ ఉండటం నన్నాశ్చర్య పరిచింది. తమంతతాము వచ్చి పలకరించడం మరీ ఆశ్చర్యపరిచింది. నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చడానికి ముందే ఆయన తొందరగా మాట్లాడడం ప్రారంభించారు. క్లబ్బులో నేను యెగ్జిబిషన్ ఆడుతున్నట్లూ, తరువాత కరూరు వెళుతున్నట్లూ పొద్దుటి పేపర్లో చదివి నా సహాయం అర్థించడానికి వచ్చారట. 'కాదనడానికి వీల్లేదు' అన్నారు. ఇంకా ఏదో అదే ధోరణిలో చెప్పుకుపోతున్నారు. నేను ఆయన మాటలు వినడం లేదు. ఆయన రీతిలోని మార్పు, ఆయన మూర్తిలోని నలత నన్ను కలవరపెట్టాయి. రావుగారిని చూసి సుమారు ఆరేళ్ళయింది. అప్పటికీ, ఇప్పటికీ ఆయన ముదురురంగు లాంగ్ సూటులోనూ, స్టార్చ్ పెట్టిన షర్టు కాలరులోనూ, స్వహస్తాలతో ముడివేసిన 'బౌ' టైలోనూ, లక్షణంగా మెరుగుపెట్టిన 'క్రే' షూస్‌లోనూ ఏమీ తేడాలేదు. కాని ఆ గంభీరమైన ఆకారం, కించిత్తయినా తొణకని ఆత్మవిశ్వాసం ఏమైపోయాయి? ఆయనలో నిలువెల్లా విషాదచ్ఛాయలు కనిపించాయి నాకు. బట్టలు మార్చుకొని వచ్చి మాట్లాడదామని చెప్పి, ఆయన్ని క్లబ్ లాన్‌మీద కూర్చోపెట్టి నేను క్లోక్ రూమ్‌కి వెళ్ళిపోయాను.

స్నానాల గదిలో షవర్ కింద నుంచు న్నానన్న మాటే కాని నా మనస్సు అక్కడలేదు. రావుగారికి నేను చెయ్య గలిగిన సహాయం యేముంది? కమల కేదైనా కబురు చెప్పడమో, కాకపోతే ఆమెకేదో తీసుకు వెళ్ళడమో అయి వుంటుంది. అయితే, తండ్రీ కూతురూ మనస్పర్థలు మర్చిపోయి తిరిగి కలుసు కున్నారన్నమాట. కమలా, గిరీ ప్రణ యం, పెళ్లీ ఆ రోజులన్నీ జ్ఞాపకం వచ్చాయి.

ఆరేళ్ళక్రితం కమలా, గిరీ మొదటి సారి కలుసుకున్నారు. ఆ యేడాది గిరీ, నేనూ యూనివర్సిటీ టెన్నిస్ పోటీలలో నెగ్గి కొంత పేరు సంపాదించుకోడంవల్ల చాలా టూర్నమెంట్లకి మాకు ఆహ్వానాలు వచ్చాయి. పరీక్షలు అయిపోయిన తర్వాత మైసూరు, బెంగుళూరు, కొల్లీగాల్, మదనపల్లి మొదలైన చోట్లంతా ఆడి చివరికి లాలీ ఇన్స్టిట్యూట్ టూర్న మెంటులో ఆడడానికి ఊటీ చేరుకున్నాం. యెండాకాలం కొండల్లో గడపడానికి వచ్చిన రావుగారూ, కూతురు కమలా లాలీ ఇన్స్టిట్యూట్‌లోనే వుండడంవల్ల మాకు వారి పరిచయం కల్గింది. నా పరి చయం పరిచయంగానే వుండిపోగా కమలా, గిరీ స్నేహం ప్రణయకలా పంగా మారి కూర్చుంది. నిజానికి అందులో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. గిరి అప్పట్లో బాగానే ఆడేవాడు. మంచి భవిష్యత్తు వుందని పేపర్లు రాసేవి. పైగా అందగాడనే చెప్పుకోవాలి. కాలే జీలో ఆడపిల్లలు అతని స్నేహానికి యెంతగానో ప్రాకులాడేవారు. అసలు ఆడవాళ్ళని ఆకర్షించే శక్తి యేదో అత నిలో వుందని నా ఊహ. అయితే కమల గిరిని పెళ్ళాడడం రావుగారికి సుత రామూ యిష్టంలేదు.

రావుగారు శ్రీమంతుల కుటుంబంలో పుట్టారు. కుటుంబ సాంప్రదాయం, ఆర్థిక స్తోమతు మొదలైనవాటి అవశ్యకత ఆయ నలో కరుడుగట్టుకు పోయింది. గిరికి చెప్పుకోదగ్గ ఐశ్వర్యంలేదు. అతని తల్లి తండ్రులు సమాజంలో అనామకులు; అంటే రావుగారి తరగతికి చెందిన సమా జానికి వారు చెందరు. పోనీ గిరికీ ఉద్యోగమైనాలేదు. రెండు మాసాలక్రితం యమ్. యే. పరీక్షపాసి వచ్చాడు. అతి గారాబంగా, సమస్త ఐశ్వర్యాలతో పెరి గిన తమ యేకైకపుత్రిక ఇటువంటివాడిని పెళ్ళాడడానికి రావుగారు అంగీకరించ లేకపోయారు. కమలా, గిరీ వాళ్ళతో పాటు నేనూ ఆయన్ని ఒప్పించడానికి సకల ప్రయత్నాలు చేశాం. కాని లాభం లేకపోయింది. చివరకి ఆయన యిష్టం లేకుండానే పెళ్ళి జరిగిపోయింది. రావు గారు పెళ్ళికి రాలేదు. కూతురికీ, తనకీ యింకేం సంబంధం లేదనీ, తనడబ్బులో చిల్లిగవ్వకూడ ఆమెకి రాదనీ మధ్య

ఒబులు చశారు. కమల తొణకలేదు.

కమల కొంచెం తెలివిగా ప్రవర్తించి నట్లయితే ఇంత రాద్ధాంతం జరిగివుండక పోవునేమో అనిపిస్తుంది, నాకు అప్పు డప్పుడు. "నేను గిరిని ప్రేమిస్తున్నాను; పెళ్ళి చేసుకుంటా నాన్నా ?" అని అమె రావుగారిని ఎప్పుడూ అడగలేదు పెళ్ళి చేసుకోడానికి నిశ్చయం చేసుకున్న తర్వాత "మేం పెళ్ళి చేసుకో బోతున్నాం" అని తండ్రితో చెప్పింది. ప్రాణసమంగా చూసుకుంటున్న కూతురు తన ప్రసక్తి లేకుండా పెళ్ళి నిర్ణయించు కోటం రావుగారి ఆత్మాభిమానాన్ని గాయ పరచి వుంటుంది. బాగా డబ్బున్నవాడూ, ఉన్నత కుటుంబంలో పుట్టినవాడూ కమ లకి భర్తకావాలని ఆయన కోరుకున్నా, "గిరిని పెళ్ళిచేసుకొంటే నా జీవితం ఆనందంగా వుంటుంది. నాకోసం ఈ పెళ్ళికి అనుమతి ఇయ్యి" అని కమల అడిగివుంటే తప్పకుండా ఆయన ఒప్పు కునేవారని నా అభిప్రాయం.

షవర్‌లో నీళ్ళవేడి ఎక్కువయి, ఒళ్లు చుర్రుమన్న తర్వాతగాని ఈ ఆలో చనలోంచి నేను బయటపడలేదు. త్వరగా స్నానం ముగించి, బట్టలు మార్చుకుని, రావుగారిదగ్గరికి వెళ్లాను.

రావుగారు చెప్పింది విని విస్తు పోయాను. రావుగారికి కూతురుమీద కోపం అట్టేకాలం నిలవలేదు. కమల తనని నిర్లక్ష్యం చేసినందుకు కోపంవచ్చి అన్ని మాటలన్నారే కాని, కమల వాటి నంతగా పాటిస్తుందని అనుకోలేదు పెళ్ళ యిన తర్వాత వచ్చి క్షమాపన కోరు తుందని ఆయన అభిప్రాయం. కమల రాలేదు ఆర్థికంగా గిరిస్తోమతు అంతంత మాత్రమే అని ఆయనకు తెలుసు. కొంత కాలానికైనా క్లిష్టపరిస్థితులు ఏర్పడి కూతురు తమ దగ్గరికి వస్తుందని ఆశిం చారు. కాని పెళ్ళయి నెల తిరగకుండానే గిరి గవర్నమెంటులో మంచి ఉద్యోగం సంపాదించాడు. గవర్నమెంటు జీతంతో కమల అవసరాలు గడవవని కూడా ఆయనకి తెలుసు. ఇంకా కమల వస్తుం దనే ఆశ ఆయనికి పోలేదు. తనంత తాను వస్తే కూతుర్ని క్షమించడానికి ఆయన కాచిపెట్టుకుని వున్నారు. అది పడలేదు. కమల తన అవసరాలను తగ్గించుకుంది కూతురు తిరిగి రానం దుకూ, అంతకంటే తననుకున్న ప్రకారం ఒక్కటీ జరగనందుకూ ఆయనకి పట్ట రాని కోపం వచ్చింది. ఇంక కమలను గురించి ఆలోచించనని భీష్మించి కూచు న్నారు. కాని ఆమెను మరచిపోవడం ఆయన తరం కాలేదు. తల్లిపోయిన నాటినుంచి తనే తల్లీ, తండ్రీగా ఆమెని సాకుతూ వచ్చారు; ఆమెకోసం తిరిగి పెళ్ళిచేసుకోడం మానేశారు. కమల ఆయన జీవితంలో ఒకభాగమైపోయింది. ఆత్మాభిమానం దిగమింగి కూతురికి



రమ్మని ఉత్తరాలు వ్రాశారు. కమల జవాబియ్యలేదు. డబ్బు పంపించారు. తిరిగి వచ్చేసింది. చివరకి వుండబట్టలేక కూతురి ఇంటికి వెళ్ళారు. కమల ఆయన్ని పలకరించనైనాలేదు. ఆయన్ని చూసిన మరుక్షణమే స్నేహితుల ఇంటికి వెళ్ళికూచుంది. చేసేదిలేక తిరిగి మద్రాసు వచ్చేశారాయన.

"ఇంక నేనేం చెయ్యకలిగిందేమీలేదు. భారం మీమీద వేస్తున్నాను. ఏం చెప్పి దాని మనస్సు మారుస్తారో !"

రావుగారు దగ్గరగా జరిగి నా రెండు చేతులూ తమ చేతుల్లోకి తీసుకుని అన్నారు. ఆయన దీనస్వరం నన్ను కలిచివేసింది. శాయశక్తులా ప్రయత్నిస్తానని చెప్పి సెలవు తీసుకున్నాను.

స్టేషనుకి కమల ఒక్కతే వచ్చింది.

"గిరి ఎక్కడ ?" అని అడిగాను.

"ఒక పక్కన టెన్నిస్ వుండగా ఆయనగారికి తీరిక ఎక్కడుంటుంది ?" నవ్వింది.

"అయితే గవర్నమెంటు ఉద్యోగం కూడా ఇతని టెన్నిస్‌పిచ్చి వదలగొట్టలేక పోయిందన్నమాట ?"

"ఉద్యోగానికి కాదుగదా, దేనికీ సాధ్యంకాదు"

ఇద్దరం నవ్వుకున్నాం.

కార్లో ఎక్కుతూ కమల చెప్పింది : "బట్టలు మార్చుకుని నిన్ను క్లబ్బుకి రమ్మన్నాడు"

ప్రయాణ అలసటమీద నాకు ఆడ బుద్ధి కాలేదు.

"నాకు పొద్దున 'మేచ్' వుందేమో తెలుసా ? అని అడిగాను.

"ఇప్పుడు కాదు గాని సాయంత్రం సింగిల్సూ, డబుల్సూ కూడా ఆడాలి.

ఒకి అలవాటవుతుంది కదా !"

"మొదటి రెండురోజులూ బహుశా కష్టమేమీ వుండదు. అయినా, ఇంటికి వెళ్ళి బట్టలు మార్చుకునివచ్చి ఈఎండలో గంతులెయ్యడం నావల్లకాదు"

"నిజమే" ఒప్పుకుంది కమల.

దార్లో ఒక నిముషం క్లబ్బు దగ్గిర ఆగి గిరిని పలకరించి పోదాం" అన్నాను.

కాస్తో కూస్తో సేపటికి గిరి ఇంటికే వచ్చేస్తాడు. అయినా వెంటనే అతన్ని చూడకుండా వుండడానికి మనసు ఒప్ప లేదు. ఒకసారి పూర్వం మాదిరి పేపులు చరచుకుని ఆప్యాయంగా అరుచుకుంటే కుతి తీరిపోతుంది. కమలకి క్లబ్బు దగ్గిర ఆగడం ఇష్టంలేకపోయింది.

"నన్ను ఇంటిదగ్గిర దింపేసి నువ్వు వెళ్ళు" అంది.

క్లబ్బుకి వెళితే ఒకపట్టాన ఊడిపడ నేమోనని ఈవిడ భయమేమోనని నేను అన్నాను. "ఒక్క నిముషం అంటే ఒక్క నిమిషమే. అలా తొంగిచూసి వచ్చేద్దాం. ఎంతకాదన్నా ఒకప్పుడు ప్రాణస్నేహితులం కదా !"

"నన్ను దింపేసి వెళ్ళు నీకు పుణ్యం వుంటుంది. నే వెళ్ళేవరకూ ఇంటిదగ్గర పనులన్నీ కూచుంటాయి"


ఆమె వైఖరి నన్ను పట్టుబట్టనియ్య లేదు

పిచ్చాపాటీ మాట్లాడుతూ కూచున్నాం ఇదే మంచి సమయం అని రావుగారి విషయం కదిపాను. కమలలో చెప్పలేని మార్పు వచ్చింది. ఆమె నవ్వూ, చిలిపి తనం ఒక్కసారిగామాయమైపోయాయి. మొహం జేవురించింది. గొంతు జీర పడింది. శరీరం కోపంతో ఒణుకుతున్న ట్లనిపించింది.

రాత్రి చాలా సేపటిదాకా నాకంటికి కునుకుపట్ట లేదు. రావుగారి తరపున కమలని ఎలా ఒప్పించాలో, ఎన్నివిధాలగా నచ్చచెప్పే అవకాశాలున్నాయో ఆలోచించడంలోనే తెల్లవారిపోయింది, కాని ఇప్పుడదంతా వృధా అయిపోయింది. ఆమె ఎదురుగా కూర్చుని ఈ విషయమై నోరు విప్పగల సాహసం నాకు లేకపోయింది. అప్పటికీ ఒకటి రెండుసార్లు [illegible] వల్లించిన పాఠం అప్పచెప్పడానికి పూనుకున్నాను. కాని ఒక్కమాటలో ఆమె నానోరు కట్టే సింది. ఇంకొకసారి నే నీప్రసక్తి తెచ్చి నట్లయితే నాతో మాట్లాడడం మానేస్తా నని బెదిరించింది. తన కవసరమైనప్పుడు చూపించలేనిప్రేమ, వాత్సల్యం అనవసర మైనప్పుడు అంగీకరించలేనంది ముసలి తనంలో ఒంటరితనం భరించలేక సహ వాసం కొనుక్కుందామనుకునే వాళ్ళకి అమ్ముడుపోడానికి తను బజారులో సరుకు కానంది. ఇన్నేళ్ళ తరవాత ఆమెలో ఈ



యు వ




ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత

---

కాఠిన్యం నన్నాశ్చర్య పరిచింది. నేను మారు మాట్లాడలేక పోయాను.

గిరి క్లబ్బునుంచి వచ్చి ఆదరా బాదరాగా రెండు మెతుకులు నోట్లోవేసుకుని ఆఫీసుకి వెళ్ళడానికి సిద్ధమయ్యాడు. ''నేను క్లబ్బులో దిగి నీకు కారు పంపిస్తాను'' అన్నాడు.

"ఇంటికి వచ్చి బట్టలు మార్చుకుని వెళ్ళవా?" అని అడిగాను.

"నాలుగుమైళ్ళు ఇంటికి వచ్చి వెళ్ళే లోపున రెండు సెట్లు ఆడుకోవచ్చు. నా టెన్నిస్ బట్టలు క్లబ్బులోనే వదిలేస్తాను" అన్నాడు.

నాకు నవ్వొచ్చింది అతని టెన్నిస్ పిచ్చి చూసి.

"అయితే కారు నాలుగున్నరకి పంపించు" అన్నాను.

"అంత ఆలస్యంగా వస్తే ఎలా? మూడున్నరకైనా అక్కడుండాలి" అన్నాడు.

"మూడు గంటలకి కమల సిద్ధం అవగలదా? నాకోసారి, తనకొకసారి కారు రావడం ఎందుకనినాలుగున్నరఅన్నాను"

"కమల వస్తుందా?" సంతోషంగా ప్రశ్నించాడతను.

"కమల కీవాళ మేచ్ లేదా?" అన్నాను.

"నువ్వు ఆరేళ్ళక్రితం కమల గురించి మాట్లాడుతున్నావ్?" ఆమెవైపు కొంటెగా చూసి నవ్వాడు గిరి. ''పెళ్ళి కావడంలో

దాంతో మునపటి తళుకు బెళుకులన్నీ వదలిపెట్టి ముసలమ్మలై కూర్చుంటారు"

తన మాటల్లో హాస్యం అతనికైతే తృప్తి నిచ్చినట్టుంది కాని, కమలకు రుచించలేదు.

"కమలా! నువ్విలా ముభావంగా వుండడం బాగాలేదు. టూర్నమెంటులో ఆడనన్నావు; కమిటీ మెంబరుగా వుండ నన్నావు. ఆట చూడ్డానికి కూడా రావడం లేదు. క్లబ్బులో అందరూ నొచ్చుకుంటు న్నారు తెలుసా? అన్నాడతను మళ్ళీ.

"నొచ్చుకునే వాళ్ళంతా వచ్చి ఈ యింటెడు పని చేస్తారా? అని అడిగింది కమల.

"నీ కెప్పుడూ ఒకే సాకు, ఎవరైనా వింటే నేను పనివాళ్ళని పెట్టనను కుంటారు." గిరి వెళ్ళిపోతూ అన్నాడు.

నేనెంతో పట్టుబడితేకాని కమల క్లబ్బుకి రావడానికి ఒప్పుకోలేదు. నా కాశ్చర్యం వేసింది. ఒకప్పుడు ఆవిడ టెన్నిస్ అంటే చెవి కోసుకునేది.

"ఈ క్లబ్బంటే నీకిష్టంలేదా?" అని అడిగాను. ఇక్కడి మనుష్యులు ఆవిడకి సరిపడలేదని నా అనుమానం.

"ఇష్టంలేకపోడం కాదు. నాకు నిజంగా తీరిక వుండదు" అంది.

"యేమిటంత పని?"

"సంసారం చూసుకోవాలి గదా! అన్నీ పనివాళ్ళమీద వదిలిపెట్టేమంటే చూశావా? మాకు ముందు ఇక్కడవున్న మహానుభావు లెవరో కాని ఒక్కరోజు కూడా చెట్లకి నీళ్ళు పోసినట్టులేదు. అంతా సరిచేసుకుని వచ్చేటప్పటికి నా పనవుతూంది."

ఆవిడ గొంతులో యేదో ధ్వని ఈ కారణం నిజం కాదని చెపుతూంది. నా కసలుకారణం తెలుసుకోవాలనివుంది; కాని సంభాషణ ఎలా సాగించాలో తెలియలేదు.

నాతో మిక్సెడ్ డబుల్సు ఆడతావా?" అని అడిగాను.

"ఇంకా టెన్నిస్ ఆడుతూ కూచో డానికి నేనేం చిన్నపిల్లని కాదు."

"అయితే మేమంతా చిన్న పిల్లల మంటావా?"

"నీ సంగతి వేరు: నువ్వింకా బ్రహ్మచారివి."

"దానికీ టెన్నిస్‌కీ సంబంధం యేమిటి?"

"పెళ్ళయిం తరువాత కూడా దేశ దిమ్మరిలా టెన్నిస్ టూర్నమెంట్లు చుట్టూ తిరుగుతానంటావా యేం? పెళ్ళాం కావాలో, టెన్నిస్ కావాలో నిర్ణయం చేసుకుని మరీ పెళ్ళాడు" నవ్వింది.

"నవ్వులకేంగాని, కమలా! నువ్వు తప్పకుండా నాతో ఈ టూర్నమెంటులో ఆడాలి"




"అది మాత్రం అడక్కు. నేను రేకెట్ ముట్టుకుని మూడేళ్ళ పయినయింది."

"అయితే మళ్లీ మొదలుపెట్టు."

మా ఇద్దరికీ సరిపడా తను ఆడుతున్నాడుగా, చాలు."

మళ్లీ నవ్వింది కమల.

* * *

రాత్రి భోజనాల ముందు డ్రాయింగు రూమ్‌లో కూచుని గిరీ, నేనూ పాత ముచ్చట్లు నెమరు వేసుకుంటున్నాం. కమల కొంచెం దూరంలో వరండాలో కూర్చుని యేదో అల్లుకుంటూంది.

"నువ్వింకా ఇంతబాగా ఆడుతున్నావనుకోలేదు" అన్నాను గిరితో. గిరి మొహం సంతోషంతో వికసించింది.

"మునుపటికంటే బాగా ఆడుతున్నాను కదూ?" అన్నాడు.

నిజానికి నాకలా అనిపించలేదు. ఈ ఆరేళ్ళల్లోనూ అతని ఆట బాగా దెబ్బతిని వుంటుందనుకున్నాను. కాని ఆ సాయంత్రం చూసిందాన్ని బట్టి అనుకున్నంత దిగజారిపోలే దనిపించింది అంతే. అయినా, నిజంచెప్పి అతన్ని నొప్పించడమెందుకని "ఔను" అన్నాను దానితో అతని ఉత్సాహం ఎక్కువయింది.

"ఆ ఊటీటూర్నమెంటుతో మానెయ్యకుండా వుంటే ఈ పాటికి ఇండియన్

అన్నాడు.

"లేనందుకు విచారించవలసిన పని లేదు. అదృష్టవంతుడివి. మంచిభార్యనీ, ఉద్యోగాన్నీ కూర్చి పెట్టుకున్నావ్!"

"అందరూ అదృష్టవంతు ణ్ణనేవాళ్లే కాని నా టెన్నిస్ ధ్వంసం అయిపోయి నందుకు విచారించే వాళ్ళెవరూ కనిపించరు."

"నా మట్టుకి టెన్నిస్‌కంటే ఉద్యోగమే ముఖ్యం అనిపిస్తుంది. రేంకింగ్ మూన్నాళ్ళ ముచ్చటా, ఉద్యోగం, సంసారం బతికున్నన్నాళ్ళూ అంటిపెట్టుకుని వుండేవీను"

"నేను వొప్పుకోను, టూర్నమెంటు టెన్నిస్ నాకిచ్చే ఆనందం ఇంకేమీ ఇవ్వలేదు. అంతకంటే జీవితంలో కోరగలిగిం దేముంటుంది? నిజానికి గతిలేక నేనీ ఉద్యోగం చేస్తున్నాను"

"ఉద్యోగంలో పదిలంగా కూర్చుని వున్నావు కాబట్టి అలా మాట్లాడుతున్నావు"

"కాదు, నిజం చెప్తున్నాను. నేనంత తొందరగా పెళ్ళి చేసుకుని వుండకపోతే మే గొడవా వుండేదికాదు. ఉద్యోగంలో వెంటనే ప్రవేశించవలసిన అగత్యం వుండకపోను. ఇంకా టెన్నిస్ ఆడి వుందును."

కమలకి వినిపించే అంతదూరంలో ఈ చర్చ సాగించడం నాకు నచ్చలేదు. నుంచి లేచిపోయాను.

ఫైనల్సు నాడు రాత్రి ఆటగాళ్ళకీ, మెంబర్లకీ క్లబ్బు డిన్నర్ యేర్పాటు చేసింది. నేనెంతో పట్టుబడితే కాని కమల రావడానికి ఒప్పుకోలేదు. మేం వెళ్ళేసరికి క్లబ్బు కోలాహలంగా వుంది. ఇద్దరు, ముగ్గురు జట్లుగా జనంవిడిపోయి అరుచుకుంటూ, నవ్వుకుంటూ ఆనందిస్తున్నారు. సెక్రెటరీ చేతిలో డ్రింక్ పట్టుకొని అందరినీ నిశ్శబ్దంగా వుండమని హెచ్చరించాడు. "ఈ డ్రింక్ టూర్నమెంట్లో గెలిచిన వ్యక్తుల ఆరోగ్యానికి" అని 'టోస్ట్' చెప్పాడు. అంతా చప్పట్లు చరిచారు. కొందరు గెలిచిన వ్యక్తుల ఆట గురించి వివరంగా మాట్లాడారు. తరువాత ఒక వ్యక్తి లేచి గిరికి 'టోస్ట్' చెప్పాడు. "ఇది ఇటువంటి టూర్నమెంట్లు ఎన్నో గెలవగల సామర్థ్యంగల వ్యక్తి ఆరోగ్యానికి" అని అరిచాడు. క్లబ్బంతా చప్పట్లతో మారు మోగి పోయింది. ఇంకొకవ్యక్తి లేచి గిరి ఆటని ప్రశంసించాడు.

"ఈయన కూడ పేరుపొందిన ఆటగాళ్ళలాగా దేశం అంతటా తిరిగి ఆడితే నేషనల్ చాంపియన్‌షిప్పు గెలవడానికి సందేహం లేదు"

హాల్లో గొంతుకలు "హియర్, హియర్" అన్నాయి. ఇంకొక వ్యక్తి

ఇంటికి తీసుకువెళ్ళమని అడిగింది.

"తలనొప్పిగా వుంది" అంది.

"గిరితో చెప్పి వస్తాను" అన్నాను.

"తను గొడవలో వున్నాడు, ఎందుకు కదపడం. తాళాలు కారుకి వుంటాయి పద" అంది.

కారు కొంతదూరం వెళ్ళాక కమల అడిగింది.

"నిన్నొకటడుగుతాను; నిజం చెప్తావా?"

"తెలిస్తే తప్పకుండా చెప్తాను."

"గిరి టెన్నిస్ గురించిన ఆ మాట లన్నీ నిజమేనా?"

నాకేం చెప్పాలో తెలియలేదు.

"ఇక్కడి వాళ్ళందరికీ అతని ఆటంటే చాలా అభిమానం ఉన్నట్టుంది" అన్నాను.

"నీ ఉద్దేశం ఏమిటి? నువ్వు దీనిలో ప్రవేశం వున్నవాడివి."

"నువ్వేమీ అనుకోవుగదా?"

"అనుకోను."

"అయితే విను. గిరిని గెలవగల వాళ్ళు ఇండియాలో ఊరి ఊరికీ వుంటారు."

"ఇక్కడ ఎవరూ లేరు."

"ముక్కకి ముక్క అర్థం తియ్యకు కమలా! నేననేది ప్రస్తుతం అతని ఆట టూర్నమెంట్లు గెలవడానికి చాలదు."

ఎక్కువ టైముండదు."

"ఔను"

టైముండి ఆడగలిగితే రేంకింగ్‌లోకి రాగలడంటావా?"

"మధ్యలో మానెయ్యకుండా వుంటే ఎంతవరకూ వచ్చేవాడో చెప్పలేను కాని, ఇప్పుడెంత తంటాలుపడ్డా ప్రయోజనం లేదు."

"ఎంచేత?"

"గిరికి ఇప్పుడు ఇరవైఎనిమిదేళ్ళు. ఔనా?"

"ఔను."

"అంటే టెన్నిస్ ఛాంపియను రిటైరయ్యే వయస్సు."

"ఉహుం".

"రెండవది. పెళ్ళికీ, ఇప్పటికీ ఇరవై పౌన్లు బరువైనా ఎక్కువయ్యాడంటావా?"

"ఏమో!"

"పోనీ, యూనివర్శిటీలో ఆడేకాలంలో కూడా అతను ఏమంత పెద్ద ఆట కాడు కాదు. కృషి మంచి ఫలితాలు ఇచ్చి వుండేదేమో కాని అతను చెయ్యలేదు. ఆ కాస్త ఆటకూడ ఇప్పుడు మర్చిపోయాడు. ఇక్కడ క్లబ్బులో నలుగురినీ గెలిచి ఇండియా అంతా గెలవగల ననుకొంటున్నాడు."

"ఈ ఉద్యోగం బెడదలేకపోతే ఇప్పటికైనా డేవిస్ కప్పుకి ఆడగలనని తన ధైర్యం."

కారం తగ్గలేదు. పాతకలలు మర్చిపో లేకుండా వున్నాడు"

"అంతే అంటావా ?"

"అంతేనేమో కమలా !"

ఇంటికి వెళ్ళేవరకూ మే మింకేమీ మాట్లాడుకోలేదు.

తరువాత నాలుగు నెలలకి మద్రాసు కెళ్ళవలసి వచ్చింది. మౌంట్ రోడ్ లో గిరి తటస్థపడ్డాడు.

"నువ్వెప్పుడొచ్చావ్ ?" అన్నాను.

ఇప్పుడిక్కడే వుంటున్నాను. మీ రేంకెడ్ ప్లేయర్స్ పని పడతానులే" నవ్వాడు గిరి. నాకేమీ అర్థం కాలేదు.

"ఉద్యోగం వదిలేశాను" అన్నాడు మళ్ళీ.

"అంతమంచి ఉద్యోగమా ?"

నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చకుండా వుండలేకపోయాను.

"అసలుకథ చెప్తాను పద !"

ఇద్దరం పక్కనున్న టీ సెంటరుకి నడిచాం. కూర్చుని రెండు కోల్డ్ టీ తెమ్మని చెప్పి గిరి మొదలుపెట్టాడు.

"ఇదంతా కమల పని. కరూర్ టూర్నమెంటు తన్ని బాగా కదిపి నట్టుంది. ఆ డిన్నర్ రాత్రి నా ఆట కం వుందా ?"

"ఉంది" అన్నాను.

"అప్పటినుంచీ నా ఆట వృథా పోని య్యకూడదని ఒకటేపట్టు. మద్రాసులో వ్యాపారంపెట్టి, టెన్నిస్ ఆడమని తన ఉద్దేశం."

"డబ్బు ?"

"తండ్రి వున్నాడుగా"

"తండ్రి డబ్బుతో వ్యాపారం పెట్ట మందా కమల ?" నా చెవులు నేనే నమ్మలేకపోయాను.

"ఆశ్చర్యంగా లేదూ ! ఆయన సొమ్ము దమ్మిడీ అయినా ముట్టనన్నది. ఇప్పుడు తనే వెళ్ళి డబ్బు అడిగింది"

"అకస్మాత్తుగా ఎందుకు మనసు మార్చుకుంది ?"

"నా టెన్నిస్ కోసం. నేను ఏ వింబిలన్ ఛాంపియనో అవుతానను కొంటుంది" సంతృప్తిగా నవ్వాడు గిరి.

కమల అలా అనుకోడం లేదని తనకి పోటీగా గిరిని ఆకర్షిస్తూ వచ్చిన టెన్నిస్ లో అతని అసమర్థత నిరూపించడం కోసం కరడుగట్టిన ద్వేషాన్ని సహితం మర్చిపోయి తండ్రి పంచ జేరిందనీ నేను గ్రహించాను

కాని, నా స్నేహితుడికి చెప్పడానికి నోరు రాలేదు !

---